Regd. No. [illegible]

ఏడ్రవతి 40 పైసలు

శుక్రవారం 13-6-75

పొదుపు పథకం

20 రూ॥ లతో రూ 120 లు విలువగల నవ్యగిరి హిండాలియమ్ పాత్రలు సరిసుగా పొందండి. స్కీము కాలపరిమితి 6 నెలలు. ఈ స్కీములో చేరు ప్రతి సభ్యునకు 6 నెలలపాటు ప్రత్యేక డిస్కౌంటు లభించును.

విజయా హిండాలియమ్

డిస్ట్రిబ్యూటర్స్ ఫోను : 1515

చిన్నబజారు – నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

Widest possible range of Disigns and Shades
in
DOUBLE KNIT PANTS
modern stores
Trunk Road - Nellore
Phone 421

## ప్రధాని ఎన్నిక రద్దుకు- అనర్హతకు

# ఇవి పెద్ద కారణాలా?

## దేశం ఇందిరాగాంధీ నాయకత్వాన్ని ఇప్పట్లో కోల్పోజాలదు!



గుండె గుభేలుమనేంతపని చేసింది; ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ, ఎన్నికలలో పాల్గొనడానికి ఆమెను ఆరేళ్లు అనర్హురాలునిచేస్తూ అలహాబాదు హైకోర్టు యిచ్చిన తీర్పు! తీర్పువచ్చి ఒకరోజు గడిచినా ఆ దిగ్భ్రమనుండి దేశము, బాలి యింకా తెప్పరిల్లుకోలేక పోతున్నది!

ఇక్కడ ఇందిరాగాంధీకాదు ముఖ్యం; ఆమె భవిష్యత్తుకాదుముఖ్యం; దేశం స్థితి ఏమిటా అనేదే ప్రతి ఒక్కరిని కలవర పెడుతున్న సమస్య. ఒక సాదామంత్రో, ఒక మామూలు పార్లమెంటు సభ్యుడో పదవులు కోల్పోతే, ఎన్నికలకు అనర్హులైతే పట్టించుకొనేవారుండరు, దానివల్ల పోయేది లేదు. కాని ఇందిరాగాంధీ భవిష్యత్తుమీద దేశభవిష్యత్తు, జాతిభవిష్యత్తు ఆధారపడి వున్నాయి అటువంటినాయకత్వం, సమర్థమైన పురోగమనమైన జనరంజకమైన నాయకత్వం మనకివ్వాను లేదు. ఇప్పట్లో ఆమె నాయకత్వాన్ని దేశం కోల్పోజాలదు!

జడ్జిమెంటు వివరాలింకా రాలేదు; స్థూలంగా వెలువడిన దానినిబట్టిచూస్తే, ప్రధానిత్వమనే అతి మహోన్నత పదవిలో వున్న వ్యక్తి, దేశభవిష్యత్తు ఆధారపడివున్న వ్యక్తి, విపరీత పరిణామాలను దారితీసే స్థానంలోవున్న వ్యక్తి ఎన్నికను రద్దుచేయ తగినంతటి, అనర్హురాలును చేయతగినంతటి, ప్రబలమైన కారణాలున్నాయా అని పిస్తుంది. ఎన్నికలలో అవినీతికి పెద్ద కారణాలు కాదగినవాటన్నిటిని కొట్టివేసింది. ఎన్నిక అన్ని పరిమితికి మించ లేదన్నది; అవమాన గుర్తు మతమౌడ్యాన్ని ప్రేరేపించదన్నది; ఏర్ ఫోర్స్ విమానాలను వాడుకోడం తప్పుకాదన్నది; పోలీసు రక్షణ ఏర్పాట్లు ఆక్షేపణీయంకాదన్నది. ఇక ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేయడానికి, ఆమెను ఆరేళ్ళపాటు అనర్హురాలిని చేయడానికి కోర్టు రెండు కారణాలమీద ఆధారపడినట్లుంది. ఆమె ఎలక్షన్ ఏజంటుగా పనిచేసిన యశ్పాల్ కపూర్ గజిటెడ్ పుద్యోగి–ఇద్దిః రాష్ట్ర ప్రభుత్వం [illegible] దిన ఎలక్షన్ వేదికలను ఆమె పుపయో

—కొరవ 7వ పేజీలో



# శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానము

వరిగొండ :: నెల్లూరు తాలూకా.



తే 19-6-1975 ది గురువారం ఉదయం గం॥ 9-34 నుండి గం॥ 11-41 లోగా శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులు

## శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి

మహాస్వాములవారి అధ్వర్యమున శ్రీ అమ్మవారి నూతన శిలావిగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకము, త్రయాహ్నికముగా జరిపించబడును. మరియు నూతన విఘ్నేశ్వర, నాగబింబ ప్రతిష్ఠలు, 17-6-75 తేది మొదలు 19-6-75తేది వరకు శాస్త్రోక్తముగా కార్యక్రమములు జరుగును భక్తులెల్లరువిచ్చేసి అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ప్రార్థించుచున్నాము.

తే 19—6—75 ది గురువారం మధ్యాహ్నం అన్నదానం జరుగును.

తే 19—6—75 ది గురువారం రాత్రి 9 గంటలకు మద్రాసు సినీనటులచే నాటక ప్రదర్శన.

తే 20—6—75 ది శుక్రవారం రాత్రి 8 గంటలనుండి శ్రీ అమ్మవారి గ్రామోత్సవం చాల గొప్పగా, వేడుకగా జరుపబడును. ఎల్లరు విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి, శ్రీ కంచి స్వాములవారి ఆశీర్వాదములు పొందప్రార్థన

ఇట్లు

దేవస్థాన పాలకవర్గము.

# 'ఇదంతా ఆనంవారి ప్రదర్శన'

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రెండురోజుల నెల్లూరు జిల్లా సుడిగాలి పర్యటనలో ఉత్తరార్థం-4 తేది కార్యక్రమాల - సోమశిల, గండిపాళెం శంకుస్థాపనాది విశేషాలు గతవారం ముచ్చటించుకున్నాం. ఇక పూర్వార్థం-3 తేది-దాదాపు అన్ని

## ముఖ్యమంత్రి మొదటి రోజు పర్యటన

చిల్లరమల్లర కార్యక్రమాలే.


వాటిలోకి పోయేముందర, ఒక చిన్న వ్యాఖ్యానం: 'ఇదంతా ఆనంవారి షో!' అనా డొకానొక రాజకీయ వాక్షేపాసకుడు. సోమశిలకోసం పార్టీలు, వర్గ భింతా లేకుండా; తమవర్గ వైభవంగానే వదర్శన జరిపారు. గండిపాళెం కోసం ఎందరు దినదులిచ్చారేదు? తనెంకుల నరసింహం వంటి ప్రతిపక్షీయులెంతగా పోరాడలేదు? ఐనా చివరకదీ ఆనంవారి ఖాతాక్రింద జమఅయి కూచుంది. ఏ ప్రజోపయోగ కార్యక్రమంనుండైనా రాజకీయ లాభం పొందడం ఆనంవారికి వెన్నతో పెట్టినవిద్య-అని వరొకసారి నిరూపించాయీ శంకుస్థాపనలు.-ఇదీ అభియుని వాదన.

ఈ వాదనలో అక్కసుపాలు కొంత వున్నా, ఇందులో కొంతనిజం లేకపోలేదు. ఏప్రజోపయోగ కార్యాన్నయినా వర్గ రాజకీయ రంగుకళ్ళద్దాలనుండి చూడ్డం మనకు అలవాటయిపోయింది. ఇది పోనీండి. ముఖ్యమంత్రి పర్యటనను ఆనంవారు రాజకీయంగా వినియోగించుకున్నారు, విజృంభించారు. అందులో సందేహంలేదు. పైగా వారికట్లా కలిసొచ్చిందికూడా! ఆత్మకూరు ఉదయగిరి శాసనసభ్యులు, సమితిరాజులు ఆనంవర్గీయులుకావడం; ఆ నియోజకవర్గాలలోనే శంకుస్థాపన కార్యక్రమాలు జరగడ; ప్రత్యర్థివర్గాలవారు తాకీతాకనట్లుండి పోవడం-ఇవన్నీ వారికి రాజకీయానుకూలాలేకదా! సోమశిల ప్రస్తావన వచ్చినప్పుడంతా 'మెట్టతాలూకాలకు మొండిచెయ్యి చూపుతున్నారో' అని ఊదరపెట్టే నల్లప రెడ్డి సోదరు నల్లపూసలైపోయారు; వీరిలె నవ్వుడంతా పత్రికా ప్రకటనలిస్తుండిన డి. సి. కొండయ్యవ్యాసరచనతో సంతృప్తి పడిపోయాడు; యాత్రాస్పెషల్ వేసిన మేగోరె నిమిత్తమాత్రుడైపోయాడు. ఇక ఒకర్నని లాభమేమిటి?

ఇక యింతటితో ఈసొద ఆపి, అసలు విషయానికి : స్థానం ముందర తొను పర్యటనా విశేషాలాలించండి-

3 తేది సాయంకాలం ముఖ్యమంత్రి బృందం కార్లలో కావలికి బొల్లాకి రావడం రావడం డి. కె. కాలేజిలో జి. వ. సమావేశం. పూలంగిసేవ పూర్తికాగానే మోహనా మెకిన్స్ పక్షంగా శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి అగ్నిప్రమాద బాధితులకు 5 వేల రూపాయల ద్రాఫ్టు ముఖ్యమంత్రికి సమర్పించారు. తర్వాత మేగోరె స్వాగతస్త్రా, జిల్లాలో మంచినీటి కటకట ఏర్పడిందని, రొగ్గురిచ్చి నీటివిద్దల తగ్గించాలని, కోవూరు నెల్లూరు తాలూకాలు

- కొరవ 11 వ పేజీలో



సోమశిల ప్రాజెక్టుకు వేదోక్తంగా శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి



గండిపాళెం శంకుస్థాపన ఫలకంముందు-
ఎడమవైపు: ఉదయగిరి ఎమ్మెల్యే పి. వెంకురామయ్య, మంత్రి ఆనం వెంకటరెడ్డి
కుడివైపు-ముఖ్యమంత్రి, మంత్రి కృష్ణమూర్తినాయుడు, స్పీకర్ ఆర్. డి. ఆర్.
ఆత్మకూరు ఎమ్మెల్యే కె. శ్రీహరినాయుడు, జిల్లాకలెక్టరు లే వగైరాలు.

లక్ష్య రహితంగా అందరూ ప్రయత్నించారు. మహాసభలు జరిపారు. వినతులు విన్నపాలా చేశారు, రాయబారాలు నడిపారు. యాత్రలు యాగాలు చేశారు; మరి శంకుస్థాపన అనేసరికి ఆనంవారు ముందువరసలో నిల్చున్నారు; అంతా తమదే అని




నాలుగులక్షల రూపాయల ఖర్చుతో నారాయణరెడ్డి కళ్యాణహాలు (గూడూరు) శంకుస్థాపన. ముఖ్యమంత్రి, ఎస్. వి. కె., అల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి.

ప్రపంచ బ్యాంకు పథకంక్రింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు
ఈ ట్రాక్టర్లు లభ్యమవుతున్నాయి

IMT 533

ఈ ట్రాక్టరు భారత రైతాంగం అభిమానించే ఎం. ఎఫ్. 1035 వంటిదే! తొలుత యుగోస్లేవియాలో మేసీ ఫెర్గుసన్ లైసెన్సుతో తయారుచేయబడిన ఐ. యం. టి 533 ట్రాక్టరు ప్రపంచబ్యాంకు పథకంక్రింద మీరు పొందవచ్చును. ఇది ఇండియాలో తయారౌతున్న మేసీ ఫెర్గుసన్ 1035 వంటిదే. వేలాది భారత కృషీవలులు తొలి మెప్పుక చేస్తున్నారని ప్రాతిపదించింది ఐ. యం. టి 533 ట్రాక్టరు మన దేశపు పరిస్థితులకు తగినట్టున్నది. దానికి పెర్కిన్సు నమూనా మూడు సిలిండర్ల డీజిలు ఇంజను డి 35 హార్సు పవరు (2000 ఆర్. పి. యం.) కలిగియున్నది. అన్నిటికన్న హైడ్రాలిక్ సిస్టం యీ ట్రాక్టరును సమర్థవంతంగా చేయుచు విశిష్టమైన స్వాభావిక యాంత్రికముగా రూపొందించబడింది. ఐ. యం. టి 533 కు ఎం. ఎఫ్. 1035 కు వున్న అన్ని హంగులూ వున్నాయి. ఈ రెండు ట్రాక్టర్ల భాగాలు ఒకదానివి ఇంకొకదానికి సరిపడతాయి.



TAFE
ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్

ఇతర వివరములకు
ఎం. జి. బ్రదర్స్. ఫోను: 096
పొగతోట - నెల్లూరు
బ్రాంచి: నాయుడు బిల్డింగ్స్
చిత్తూరు (ఫోను: 686)

# రజనీగంధ-

## రచనలోమాత్రమే సాధ్యమనుకునే అంతరంగ సంఘర్షణకు రూపకల్పన!

### డాక్టర్ కాళిదాసు పురుషోత్తం

మసాలా భావాలతో, ముసలమ్మ మన స్తత్వాలతో, దింతదింత ఫార్ములాలతో అది మానవుని కుక్కచిత్రాలమాదిరి, ఆహ్లాదానికి బదులు ఆశ్చర్యాన్నిమటుకే కలగచేస్తూ అంపరతంపర చిత్రాలు విడుదలవుతున్న ఈరోజుల్లో మంచిచిత్రాలు కోరుకునే వారికి 'రజనీగంధ' ఒక ఆటవిడుపు. సినిమాకళ ఇతరేతరదేశాల్లో అందుకున్న అంతరాలు, సాధించిన ఔన్నత్యాలు మనకు ఆకాశ కుసుమాలే! మారుతున్న ప్రపంచంతోబాటు, సమస్త కళారూపాలూ కొత్తరంగులు, రూపాలు సంతరించుకుంటున్నాయి; కొత్తప్రయోజనాలుసాధిస్తున్నాయి. ఇంతమార్పు మ చుట్టూ నిత్యం జరుగుతున్నా, మనచిత్రలోకంలో నైరాశ్యం ఘనీభవించి, బండబారిపోయింది. ఎక్కడా కనుచూపుమేరలో ఆశ పచ్చగా కన్పించడంలేదు ఈ నిరాశాపూరిత వాతావరణంలో కొత్తగొంతులు, కొత్త మొలకలూ ఒకటి రెండైనా నిలవేస్తున్నాయి. ఇది ఆనందించదగిన విషయం.

కొత్తకెరటం దాటున తలెత్తిన వెర్రి సెక్స్ ధోరణులు కొంత దిల్లబడినతర్వాత చెదురుమదురుగా వస్తున్న ఒకటి రెండు చిత్రాలైనా ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి. భవిష్యత్తుమీద నమ్మకం కలగజేస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల యువదర్శకులచేతుల్లో భారతీయ చలనచిత్రరంగం పునరుజ్జీవనం పొందుతున్న సూచనలూ వున్నాయి. ఈ మధ్యవచ్చిన పరిణయ, అంకూర్, రజనీగంధ, 27 డౌన్, గరంహవా మొదలైన చిత్రాలే పరిణామానికి సూచికలు.

ఇక 'రజనీగంధ'ను గురించి చెప్పుకుందాం. ఈచిత్రంలో ఏముంది? కథలో గొప్పతనమా? సంఘటనల్లో కొత్తదనమా? నటనలో ఉన్నత ప్రమాణాలా? చిత్రం అద్భుతంగా వుండడానికి, నిత్యం మనం చూచే చిత్రాల్లోని దారామసాలా ఏమీలేదే ఈ చిత్రంలో! మరి గొప్పచిత్ర మెట్లా అవుతుంది?

కథానాయిక దీప మానసిక స్థితిని, ఒకానొక సందిగ్ధాన్ని విశ్లేషించి చూపడమే 'రజనీగంధ'లో దర్శకుని నైపుణ్యం దీప అంతరంగంలో చెలరేగినకల్లోలాన్ని, ద్వైదీభావాన్ని ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేట్టు చూపడమే దర్శకుడు బాసు చటర్జీ ఘనత.

దీప డాక్టరేట్ కోసం కృషిచేస్తూ ఢిల్లీలో అన్నావదినెలతో వుంటుంది. సంజయ్ అనే యువకుణ్ణి ప్రేమించి, పెళ్ళిచేసుకోడానికి కూడా నిశ్చయించుకుంటుంది. సంజయ్ ఏదో కంపెనీలో ఉద్యోగి.

ఇట్లా వుండగా దీపకు బొంబాయిలో ఒక ఇంటర్ వ్యూవస్తుంది. అక్కడ యాదృచ్ఛికంగా నవీన్ అనే పాతమిత్రుడు కలుస్తాడు. కాలేజీలో చదువుకునేరోజుల్లో మొదట దీప నవీన్ ప్రేమించుకుంటారు; విడిపోతారు. ఇన్నేళ్ళతర్వాత నవీన్ తన ఉద్యోగ ప్రయత్నంలో సహకరించడం, బొంబాయిలో తనకు సన్నిహితంగావుంటి, నాలుగు ప్రదేశాలూ తిప్పిచూపడం, తననెంతో గౌరవంగా చూడడం – ఇవన్నీ అమెలో జడంగావుండిన తొలివలపు మళ్ళీ మొసులెత్తేందుకు దోహదం చేస్తాయి. తమప్రేమ ఫలించాలని ఆమె అంతరాంతరాల్లో గాఢంగా ఆశిస్తుంది

ఇంటర్ వ్యూ అయిపోయి, దీప ఢిల్లీకి ప్రయాణమవుతుంది. గాఢమైన ఆవేదనతో బొంబాయి విడిచిపెడుతుంది. నవీన్‌కు జాబు రాసి, రోజూ జవాబుకోసం ఎదురుచూస్తుంటుంది. దీపకు ఉద్యోగం వచ్చినందుకు అభినందిస్తూ, నవీన్ జాబురాసాడు. దీప నిస్పృహతో కృంగిపోతుంది అదే సమయంలో రజనీగంధ పూలతో సంజయ్ అక్కడ ప్రత్యక్షమవుతాడు. ఆమెగాఢంగా సంజయ్‌ను ఆశ్లేషిస్తుంది; సంజయ్‌తోటి ప్రేమే సత్యమైందని గుర్తిస్తుంది.

'యహీసచ్ హై' అనే నవల దీనికాధారం. దర్శకత్వమేగాక స్క్రీన్‌ప్లే, సంభాషణల రచనకూడా బాసు చటర్జీయే.

సినిమాకు కథావాహికగావున్న సరిహద్దు లన్నిటినీ చెరిపేసి, పరిమితులను విశాలంచేసి, కొత్త అర్థాన్ని ప్రయోజనాన్ని దాటి చెప్పాడీ చిత్రంలో బాసు చటర్జీ సంఘటనల పునాదులమీద కథ నిర్మింపబడాలనే పాతసిద్ధాంతానికి కాలదోషం పట్టించడం, ఒకవ్యక్తి మానసిక సంఘర్షణ కూడా కథావస్తువుకు అర్హమని ఈ చిత్రం నిరూపిస్తుంది. దీప మానసిక స్థితిని ప్రకటించేందుకే సన్నివేశాలను, సేపథ్యాన్ని, పాత్రలను వాడుకుంటాడు దర్శకుడు. ఉన్నది మూడు పాత్రలైనా, నిజానికి దర్శకుడు చెప్పదలచింది, చెప్పింది ఒకేఒక్క పాత్రను గురించి.

పాత్రల పరిచయంలోనే దర్శకుని వ్యుత్పత్తి బోధపడుతుంది. ఒక్కమాటతో, ఒక్క కదలికతో, ఒక్క సన్నివేశంతో పాత్రల మనస్తత్వం ప్రేక్షకులకు సమగ్రంగా అవగతమయ్యేట్టు చేస్తాడు. సంజయ్ చెప్పడూ తన ఉద్యోగం, తన ఆఫీసు, తన ప్రమోషన్, సమ్మెలు– ఈ గొడవలే. ఆ ధోరణి లోపడి, దీపను అప్పుడప్పుడూ నిర్లక్ష్యం చేస్తుంటాడుకూడా! అది ఆమెలో కొంత అసంతృప్తి –ఒక్కో విషయాలు ఒకేఒక్క సన్నివేశంతో దర్శకుడు స్పష్టం చేస్తాడు

దీప ఒకటిభవమైన ఒంటరితనం ఫీలవుతుంటుంది ఆమె స్వప్నంతో కథ ఆరంభించడమే అకారాన్ని అందించడంకోసం. తానొక్కర్తే రైల్లో ప్రయాణిస్తున్నట్లు, నిర్మానుష్యంగా వున్న స్టేషన్లో దిగినట్లు ఆమెకలగంటుంది. ఆమెలోని ఒంటరితనానికి అది సంకేతం. దాన్ని సంజయ్ పోగొట్టవుంటే కలేవుండేదికాదు. బొంబాయిలో ఆమెకు నవీన్‌తో కల్గిన మానసిక వికారానికి కారణం. ఈ ఒంటరితనమే ఐతే ఈ విషయం దర్శకుడు

తరువాయి 10 వ పేజీలో



హనుమంతుని చెవిలో రహస్యం!

'ముత్యాలముగ్గు' లో అర్జా జనార్దనరావు, కుమారి సంగీత


అలరించిన అశాభంగం!

త్వరపడుడు!


దరఖాస్తులు నమోదుచేసుకొనుటకు ఆఖరుతేది 20-6-75

ప్రపంచ బ్యాంక్ పథకం
క్రింద
ఆంధ్రప్రదేశ్
లో
యిప్పుడు లభ్యమవుతోంది

ఫోర్డు 3000

ఫోర్డు 3000 అన్నది 46.6 మెట్రిక్ హెచ్.పి. ట్రాక్టర్. దీనికి శక్తివంతమైన సిలితో చల్లార్చబడిన ఇంజన్ వుంది. ట్రాక్టర్ సాంకేతిక పరిజ్ఞానంలోనే అధునాతనమైనవి మరియు అత్యంత పురోగమించినవి అయిన లక్షణాలను అది కలిగివుంది.

యింకా ఈ ప్రత్యేక లక్షణాలు కూడా:
* అత్యధిక శక్తి, తక్కువ యింధనం ఖర్చు. తక్కువ ఇంజిన్ అరుగుదల. తక్కువ ఆర్.పి.యమ్.తో ఎక్కువ టార్కు.
* శక్తివంతమైనది, పని చేసేందుకు సులువైనది అయిన హైడ్రాలిక్స్. ఆటోమేటిక్ డ్రాఫ్ట్ మరియు పొజిషన్ కంట్రోలుతో
* ఎస్కార్ట్సు సర్వీసు మరియు 6 నెలల వారంటీ. మీరు దేశంలో ఎక్కడ వున్నప్పటికీ సర్వీసును, విడిభాగాలను మీరు కోరిన 24 గంటల్లోగా మీకు ఉచితంగా సమకూర్చటం జరుగుతుంది.



ఎస్కార్ట్సు లిమిటెడ్

వివరాలకోసం దయచేసి ఈ ఎడ్రస్‌కు వ్రాయండి:

మెసర్స్ గోల్డ్‌ఫీల్డ్స్
నెం. 6, ఓల్డు పోస్టాఫీసు రోడ్డు,
నెల్లూరు-524003

వెల : రూ 55264.00 + ట్యాక్సు 6.65%




భారతదేశంలో ఎక్కువగా
కోరబడుచున్న మోటర్ స్టార్టర్

S1

ఎల్.టి.-ఎల్.టి. లైన్ ఎమ్.టి 1 15 యాంప్స్. 7.5 హెచ్.పి.వరకు గల మోటర్లకు ఆటోమేటిక్ డైరెక్ట్-ఆన్-లైన్ మోటర్ స్టార్టర్లు.12.5 హెచ్.పి. వరకు గల మోటర్లకు స్టార్-డెల్టా స్టార్టర్ల వలె కూడా లభ్యము కాగలవు.

తయారు చేయువారు:
లార్సెన్ & టూబ్రో
లిమిటెడ్



అథరైజ్డ్ స్టాకిస్టు:
జె. రామక్రిష్ణయ్య & కం.
న్యూ టాకీస్‌కి ఎదురుగా, నెల్లూరు

# ముఖ్యమంత్రి

(11వ పేజీ కొరవ)

గున్రాల కళ్ళాలు పూర్తిగా నదిలేశాయి. మంత్రి ఆ.వెం.రె. అధ్యక్షించారు.

సాధకంగా ఐక్యమత్యే గుల్లనున్నం, ఉప్పే ఉపయోగించుకుని, సూళ్ళూరు పేటలో 15 కోట్లతో తెల్లసిమెంటుఫ్యాక్టరీ స్థాపించబోతున్నామని; కాస్టిక్ సోడా ఫ్యాక్టరీ వచ్చేఅవకాశాలుకూడా వున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. బియ్యం దొంగ రవాణా అరికట్టడంలో అందరూ సహక రించాలన్నారు సూళ్ళూరుపేట సమితిలో నాలుగేళ్ళలో మైనరిరిగేషన్ పన్లు పూర్తి చేయిస్తామన్నారు.

అక్కణ్ణుంచి గూడూరు. సమితిరాజా సి. సి. ఆర్. గోపాలరెడ్డి రాజలాంఛనా లతో స్వాగతించారు. వేదమంత్ర పారా యణం, పూర్ణకుంభం, ఛత్ర చామరాలు మంగళతూర్యాలు, ఆకాశమన్నులు... సోషలిస్టు రాజ్యంలో ఫ్యూడలిస్టు చిహ్నాలు గాక మరేమిటి? గెస్టుహౌసునుండి సమి తాఫీసుదాకా సాగి దీ గరుడసేవ.

తర్వాత సమితిసభ. ఇంత ఆర్భాటం చేసిన సమితిరాజా గోపాలరెడ్డి తన రాజ్య మంతా కరువు కాటకాల్తో, మంచినీటి కట కటల్తో అల్లాడిపోతున్నదని విన్నవించు కున్నాడు; వెంకటేశ్వరస్వామి విగ్రహ ఫలకంతో ముఖ్యమంత్రిని సన్మానించారు.

ముఖ్యమంత్రి గూడూరు సమితి ప్రాం తంలో మంచినీటికరువు పోగొట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రిక్షాలు వస్త్రాల పంపకంకూడా వుండింది.

తర్వాత ఐ. సి. యస్. రోడ్డులో దువ్వూరు నారాయణరెడ్డి కమ్యూనిటీ హాలుకు పునాదిరాయి. ఆర్. డి. ఆర్. అధ్యక్షించారు. ఈ హాలు నిర్మాణానికి 4 లక్షలు పోగుచేశారట అందులో దువ్వూరు నారాయణరెడ్డి ట్రస్టు విరాళం లక్షా 10 వేలు లక్ష్మీప్రసన్నం, మిగతాది సరస్వతీ ప్రసన్నం అయినట్లుంది. ప్రభు త్వం మరొక 2 లక్షలిస్తే టౌనుహాలు కట్టు కుంటామని కమిటీ కార్యదర్శి దొడ్ల భాస్కరరెడ్డిఅర్థించారు. ఎం. పి. జనార్దన రెడ్డికూడా ఈ కోరికను బలపర్చారు సభాధ్యక్షుడు ఆర్. డి ఆర్. రాపూరులో జూనియర్ కాలేజీకి, గూడూరులో స్త్రీల జూనియర్ కాలేజీకి దాతల విరాళాలామో దించాలని కోరారు.

దేవాలయం కట్టిస్తున్నాం, విరాళం యివ్వండయ్యా అని ఒక పెద్దమనిషివద్దకు పోతే, 'దానికేం మహద్భాగ్యం! అట్లాగే. వైగోపురం నేను కట్టిస్తాను పొమ్మన్నా' డట. ముఖ్యమంత్రి సమాధానం అట్లా వుండింది. ముందు మీరు 4 లక్షలు పెట్టి టౌనుహాలు కట్టిస్తే, ఆ తర్వాత ప్రభుత్వం రెండు లక్షలిస్తుందన్నారు. దువ్వూరు నారాయణరెడ్డి ట్రస్టు తఃపున విరాళ మిచ్చిన ఆళ్లా రెడ్డి శ్యామసుందరరెడ్డికి పూలమాలవేసి అభినందించారు. ముఖ్య మంత్రి హామీ యిచ్చారు గనుక వెంటనే పని ప్రారంభిస్తామని శ్యామసుందరరెడ్డి ప్రకటించారు.

ఇక అక్కణ్ణుంచి బయల్దేరి నెల్లూరుకు రాబోతుంటే, మనుబోలువద్ద కండ్లేరు పొరుదల రైతులు ఒక సభ పెట్టి ముఖ్య మంత్రి బృందాన్ని ఆపారు. కండ్లేరు పొరుదల ఆయకట్టును, మరి మనూరు పెద్ద, చిన్న చెర్వులను కనుపూరు కాల్వ ఆయకట్టు క్రిందికి చేర్చితే దాదాపు 8 వేల ఎకరాలకు సేద్యసౌకర్యం కల్గడమేగాక, అదనంగా రెండున్నరవేల ఎకరాలు సాగుకు వస్తాయని రైతుసంఘాధ్యక్షుడు దేశిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆవేదనతో విన్నవించుకున్నారు. అడిగిందే తడవుగా ముఖ్యమంత్రి వరం యిచ్చారు; వై సంవత్సరం కనుపూరు కాల్వ పథకంలో చేర్పిస్తానన్నారు.

ముఖ్యమంత్ర్యాదులను అవ్వయ్యగేటు వద్ద జనప్రవాహం అడ్డగించేసింది. ఓవర్ బ్రిడ్జికోసం వేస్తున్న రోడ్డును అటకాయించి విశాలమైదానంగా మార్చి, పెద్ద షామియా నాలువేసి, దరఖాస్తులు చేశారు కనుపూరు కాల్వ రాయబార త్రయం-టి.కాం. కార్యదర్శి సి. వి. శేషారెడ్డి, ఉపరాజు కటారి చెంచు కృష్ణయ్య, సర్వేపల్లి సర్పంచ్ కనుపూరు వేణుగోపాలరెడ్డి. ఎదమధ్యమైనా, జనం విరగబడ్డం కనుపూరుకాల్వ విజయోత్సాహ మేమోననిపించింది. వెంకటాచలం కొత్త నాయకత్వం ఉత్తేజకరంగా జనసమీకరణ జరిపింది.

మంత్రి ఆనం వెంకటరెడ్డి అధ్యక్షించారు. సి. వి. శేషారెడ్డి స్వాగతిస్తూ కనుపూరుకాల్వకు నిధులు మంజూరుచేసి నందుకు రైతాంగపక్షంగా కృతజ్ఞత తెలియజేశారు.

కనుపూరుకాల్వ రైతులు రెండుబస్సుల్లో హైదరాబాదుకురావడం వగైరా విషయాలు మంత్రి వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు ప్రస్తావించి, ఈ సంవత్సరం 60, 70 లక్షలు యిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కనుపూరుకాల్వ పని ప్రారంభించడానికి ఉత్తర్వులుకూడా ఇచ్చామని, రెండేళ్ళలో పూర్తి చేయిస్తామని, 77 జూన్ నాటికి పొలాలకు నీళ్ళు అందిస్తామని ఖచ్చితంగా చెప్పారు.

తర్వాత వెంకటాచలం సమితి సభ; ఆర్.డి.ఆర్. అధ్యక్షుడు. వెంకటాచలపతి రామిరెడ్డి దశరథరామరెడ్డి కనుపూరు కాల్వ కృతజ్ఞతలుచెప్పి, కండ్లేరునుకూడా దాంట్లో కలపాలన్నారు. ముఖ్యమంత్రిది డిటో ఉపన్యాసం.

—ఇవీ ముఖ్యమంత్రి మొదటిరోజు పర్యటనావిశేషాలు. మొత్తంమీద ముఖ్య మంత్రి ప్రసంగాల్లో ఆర్భాటాలు, అట్టహాసాలూ లేవు; కానీ అరచేతిలో వైకుంఠం మాత్రం చూపిస్తున్నారు. అడగనివాడిది పాపం; లేదనేమాటేలేదు! ముఖ్యంగా రైతుల కోర్కెలకు వెంటవెంటనే ఆశావహంగా సమాధానాలిచ్చారు. అదైనా ఆడంబరంగాకాదు; మ్యాటర్ ఆఫ్ ఫ్యాక్ట్ అంటారే, అట్లాంటిధోరణిలో ఆయన ప్రసంగాలు. అందువల్లనే జనానికి నమ్మకంకల్గిం చగలుగుతుంది.

వైగా అందరికీ, అన్నివర్గాలకూ ఇష్టుడుగా వ్యవహరిస్తాడు ముఖ్యమంత్రి ఒకరు పొంగిపోవల్సింది, ఇంకొకరు కృంగిపోవల్సింది లేనట్లుండిందాయన పర్యటనాధోరణి. అదీసంగతి!

— —

## మేము-మీరు

(2వ పేజీ కొరవ)

వడిపేవారు వైద్యరంగానికి ప్రధానశత్రువులు. ఇట్లాంటివి నెల్లూర్లోకూడా వెలస్తున్నాయి; బ్రాంచీలతో వర్ధిల్లుతున్నాయి. ఈ బోగస్ లాబొరేటరీలపై ప్రభుత్వం చర్య తీసుకోకపోతే, ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడ్డమే అవుతుంది.

నెల్లూరు — జట్. నవనాధరావు

— —


భాగ్యలక్ష్మీ కమర్షియల్ ఫైనాన్స్ కార్పొరేషన్
( రిజిష్టర్డు 1429 )
సంతపేట ::: నెల్లూరు
సేవింగ్సు కం బెనిఫిట్ స్కీము
ప్రథమ 'డ్రా' తే 26-6-75 దిన జరుపబడును.
పై స్కీములో వెంటనే సభ్యులుగాచేరి ఆకర్షణీయమైన బహుమతులు పొందండి.
NB : సభ్యులుగా చేరినవారికి ఆకర్షణీయమైన Tip Top వారి క్యాషు బ్యాగ్ యివ్వబడును.
— పార్టనర్లు —
రాతికింది వెంకటేశ్వర్లు (మేనేజింగ్ పార్టనరు)
తిరివీధి సుబ్బరాయుడు — దాసా లక్ష్మీనారాయణ
పెసల చినమస్తానయ్య — బియ్యపు రత్నం
సొల్లేటి గోవిందరావు — కొలిశెట్టి శంకరయ్య
ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు — సొల్లేటి సత్యనారాయణ
అమరా వెంకటచెంచయ్య



ఆనంద భవన్
(పూర్వం హోటల్ బాలకృష్ణ)
ఫోన్ : 594
ట్రంకురోడ్డు :: నెల్లూరు
వార్షికోత్సవ సందర్భంలో 19-6-75 నుండి
జనత భోజనం
ప్రవేశ పెట్టబడుచున్నది. అర్ధభోజనంకూడా వుంది.
డిన్నరు ఆర్డరులకు మా ప్రత్యేకత
Sumptuous, Delicious Meals
Lunch & VIP Parties
With Menu of choice
A-LA-CARTE DISHES
to their taste to different communities entertained at reasonable Rates
Half Meal also available
Ananda Bhavan
Phone . 594
Trunk Road – Nellore



చల్లటి కమ్మటి తాజా బీర్
సరసమైన తగ్గింపు ధరలకు
ఇప్పుడు
మావద్ద లభిస్తుంది
★
గోల్డన్ ఈగల్ బీర్ — రూ 5.90 లు
క్రౌన్ బీర్ (మోహన్ మెకిన్స్ తయారీ) — రూ 5.00 లు
U. B. ఎక్స్‌పోర్ట్ బీర్ — రూ 5.50 లు
పవలో లాగర్ బీర్ — రూ 4.50 లు
★
M/s. అశోక్ వైన్స్
ఫోన్ : 532
అత్తితోట అగ్రహారం — ట్రంకురోడ్డు
( పెన్ కార్నర్ వీధి )
నెల్లూరు.


Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparaluvari Street Nellore A. P.